---

చల్లని వెన్నెల సోనలు  తెల్లని మల్లెల మాలలు

మా పాపాయి బోసినవ్వులే మంచి ముత్యముల వానలు   || చల్లని ||

పిడికిలి మూసిన చేతులు  లేత గులాబీ రేకులు  ||2||

చెంపకు చారెడు సోగకన్నులే సంపదలీనెడు జ్యోతులు

మా పాపాయి బోసినవ్వులే మంచి ముత్యముల వానలు || చల్లని ||

ఇంటను వెలసిన దైవము  కంటను మెరిసిన దీపం

మా హృదయాలకు హాయి నొసంగే పాపాయే మా ప్రాణము    || ఇంటను ||

చల్లని వెన్నెల సోనలు  తెల్లని మల్లెల మాలలు

మా పాపాయి నవ్వుపువ్వులే మంచి ముత్యముల వానలు

నోచిన నోముల పంటగా  అందరి కళ్ళకు విందుగా    ||2||

పేరు ప్రతిష్టలె నీ పెన్నిధిగా నూరేళ్ళాయువు పొందుమా

మా పాపాయి నవ్వుపువ్వులే మంచి ముత్యముల వానలు

చల్లని వెన్నెల సోనలు  తెల్లని మల్లెల మాలలు

మా పాపాయి నవ్వుపువ్వులే మంచి ముత్యముల వానలు

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy